PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

గురువారం 02-04-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 209 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## హార్మూజ్‌లో అధికారికంగా టోల్ వసూలు..

- భారీ ఛార్జీలు: ఒక్కో చమురు ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ. 18.90 కోట్లు వసూలు చేయాలని నిర్ణయించారు.
- నిషేధాలు: అమెరికా మరియు ఇజ్రాయెల్‌కు చెందిన నౌకల రాకపోకలపై ఇరాన్ నిషేధం విధించింది.
- అమలు: ఇప్పటికే 26 నౌకలు IRGC (ఇరానియన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్) నిర్దేశించిన నిబంధనల ప్రకారం క్లియరెన్స్ పొంది ప్రయాణించాయి.

ఎంతో తెలుసా..?



2లో..

## మహిళలకు నెలకు రూ.3వేలు..

అస్సాంలో భాజపా మ్యానిఫెస్టో విడుదల





2లో..

## ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం

### అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి



## ఉచిత బస్సుతో మహిళలకు మేలు

**పదివేల కోట్లు ఆదాచేసిన మహిళలు**
**ఆర్టీసీ అభివృద్ధికి అనేక చర్యలు**
**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



తెలంగాణ ప్రజా భవన్ వేదికగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ప్రగతిపై కీలక ప్రకటన చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని ఆయన గుర్తుచేశారు. డిసెంబర్ 9, 2023న ప్రారంభమైన మహాలక్ష్మి పథకం అద్భుత ఫలితాలను ఇస్తోందని మంత్రి వెల్లడించారు. ఇప్పటివరకు 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించి.. దాదాపు 10 వేల కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని తెలిపారు. మహిళా ప్రయాణికులను కేవలం ప్రయాణికులుగా మాత్రమే కాకుండా, వారిని ఆర్టీసీకి యజమానులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రతిరోజూ 65 లక్షల మంది ప్రయాణికుల్లో 40 లక్షల మంది మహిళలే ఉంటున్నారని.. 97 డిపోల పరిధిలో రోజూ 35 లక్షల కిలోమీటర్లు బస్సులు తిరుగుతున్నాయని మంత్రి పొన్నం తెలిపారు. ఈ భారీ లక్ష్యాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న డ్రైవర్లు, కండక్టర్లకు ఆయన ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాఖీ వంటి పండుగ దినాల్లోనూ కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించిన కార్మికుల కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు కావాలని తప్పుదోవ పట్టిస్తున్నారని, యూనియన్ల పేరుతో రెచ్చగొట్టే చర్యలను మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణకు ఆర్టీసీయే లైఫ్ లైన్ అని ప్రజల రవాణా అవసరాలను తీర్చడంలో ఆర్టీసీ అగ్రస్థానంలో ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీని రాష్ట్రంలోని ప్రతి మూలకు చేర్చేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా కొత్త రూట్లు, కొత్త బస్సులు , బస్ స్టేషన్ల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధుల నుంచి నివేదికలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్‌లో 340 కొత్త రూట్లలో బస్సులను ప్రారంభించామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సర్వీసులు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమంపై స్పందిస్తూ.. బకాయిలను తీరుస్తున్నామని, యూనియన్ల ఏర్పాటు, ఆర్టీసీ విలీనం అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి పొన్నం వెల్లడించారు.


## త్వరలో తుళ్లూరులో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం: బాలకృష్ణ

- ధునాతన సాంకేతికత: బీడీఎల్ (దీణూ) సంస్థ తమ సీఎస్ఆర్ నిధులతో అందించిన ఏఐ (జూX) సాంకేతికత కలిగిన అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని బాలకృష్ణ ప్రారంభించారు. ఇది తక్కువ సమయంలోనే కచ్చితమైన ఫలితాలను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.



2లో..

## చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు.




### నలుగురికి తీవ్రగాయాలు

- రాష్ట్ర హోంమంత్రి అనిత ఈ ఘటనపై తక్షణమే స్పందించారు.
- కృష్ణా జిల్లా ఎస్పీతో మాట్లాడి పేలుడు వివరాలు తెలుసుకున్నారు.
- గాయపడిన పోలీసులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు.


2లో..

## భారత ఎన్నికల తీరు మారాల్సిందే





ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు టర్మ్‌లకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు.



## ఇంద్రకీలాద్రిపై సిబ్బంది చేతివాటం.. బంగారాన్ని రోల్డ్‌గోల్డ్‌గా మార్చేందుకు యత్నం



ఇంద్రకీలాద్రి: విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ ఆలయ హుండీ లెక్కింపులో సిబ్బంది చేతివాటం ప్రదర్శించారు. భక్తులు సమర్పించిన బంగారాన్ని దారి మళ్లించే ప్రయత్నం చేశారు.

## ఉద్యోగాలపై సీఎం రేవంత్‌రెడ్డివి కాకి లెక్కలు: హరీశ్‌రావు

ఆరు గ్యారంటీలను అమలు చేస్తామంటూ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు.



## రాష్ట్ర విభజన కంటే..

### వైకాపా పాలనతోనే ఎక్కువ నష్టం: నిమ్మల



2లో..

- అభివృద్ధి - సంక్షేమం: కూటమి ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తోందని, సంపదను సృష్టిస్తూనే ప్రజలకు పంచుతున్నామని చెప్పారు.
- కీలక విజయాలు: ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు.

# సంపాదకీయం

## నేతన్నల లోగిళ్లలో వెలుగులు



కూటమి ప్రభుత్వ ప్రోత్సాహంతో రాష్ట్రంలో చేనేత రంగం అభివృద్ధిపథంలో దూసుకెళుతోంది. 'ఒక జిల్లా--ఒక ఉత్పత్తి' పథకం కింద రాష్ట్రానికి వచ్చిన 10 అవార్డులలో 4 అవార్డులు చేనేత రంగానికే దక్కడం విశేషం. కూటమి ప్రభుత్వ లక్ష్యం ఒక్కటే.. చేనేత కుటుంబాలు గౌరవమైన, ఆర్థిక భరోసాతో కూడిన జీవనం సాగించడం. ఇందుకోసం ఎన్ని కోట్లయినా వెచ్చించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సంసిద్ధంగా ఉన్నారు.

చేనేత అంటే కేవలం వస్త్రమే కాదు.. లక్షల కుటుంబాలతో పెనవేసుకుపోయిన పోగు బంధం. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో ఓ భాగం. దేశంలో వ్యవసాయం తరువాత ఎక్కువ మంది ఆధారపడేది చేనేత రంగం పైనే. ముఖ్యంగా భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా స్వదేశీ ఉద్యమం తరువాత చేనేత, ఖాదీ వస్త్రధారణ దేశ ప్రజల్లో నిత్యకృత్యమైపోయింది. ఇంతటి కీలకమైన రంగంలో ఆంధ్రప్రదేశ్ నుంచి అయిదు లక్షల కుటుంబాలకు పైగా ఉపాధి పొందుతున్నాయి. అందుకే, టీడీపీ ప్రభుత్వం నాటి నుంచీ చేనేత పరిశ్రమ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ వస్తోంది. ఆనాడు అన్న ఎన్టీఆర్ 'కూడు--గూడు--గుడ్డ' నినాదంతో చేనేత రంగానికి అండగా నిలిచారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేనేత రంగ అభివృద్ధికి ఎన్నో ప్రణాళికలు రూపొందిస్తూ వస్తున్నారు. నూతన టెక్స్‌టైల్స్ పాలసీలు అమలుచేయడం, మెగా క్లస్టర్లు, టెక్స్‌టైల్స్ పార్కులు ఏర్పాటు చేయడంతో పాటు నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగేలా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. 2014--19 మధ్య రాష్ట్రంలో చేనేత రంగానికి స్వర్ణయుగం. త్రిఫ్ట్ పథకాన్ని అమలు చేసి, ప్రభుత్వం అందించే వాటాను పెంచారు. పవర్ టారిఫ్‌లో 50శాతం రాయితీ ఇచ్చారు. 2014--19లో రూ.50.15 కోట్లతో 54 క్లస్టర్లు ఏర్పాటు చేశారు.

ఆ తరవాత, 2024లో చంద్రబాబు నేతృత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం కూడా చేనేతలకు మరోసారి అండగా నిలిచింది. ఆయన దిశా నిర్దేశంలో అధికారులతో కలిసి చేనేత, జౌళిశాఖ మంత్రిగా ఎన్నో పథకాలు రూపొందించాను. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద 92,724 మంది నేతన్నలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పింఛను మొత్తం పెంచాం. చేనేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద ప్రభుత్వ వాటాను 8 నుంచి 16శాతానికి పెంచాం. ఈ పథకం కింద ప్రతి బడ్జెట్‌లోనూ రూ.5 కోట్ల చొప్పున కేటాయిస్తూ వస్తున్నాం. క్యాష్ క్రెడిట్ పథకం కింద సహకార సంఘాలకు బ్యాంకు రుణాలు అందజేస్తున్నాం.

కూటమి ప్రభుత్వ ప్రోత్సాహంతో రాష్ట్రంలో చేనేత రంగం అభివృద్ధిపథంలో దూసుకెళుతోంది. 'ఒక జిల్లా--ఒక ఉత్పత్తి' పథకం కింద రాష్ట్రానికి వచ్చిన 10 అవార్డులలో 4 అవార్డులు చేనేత రంగానికే దక్కడం విశేషం. ఆప్కోలో ఫోన్‌పే ద్వారా వస్త్రాలు కొనుగోలు, విధుల్లో పారదర్శకతకు ముఖాధారిత హాజరు, కొనుగోలు చేసిన వస్త్రాలకు కంప్యూటర్ బిల్లింగ్ వంటి సాంకేతికతలను ప్రవేశపెట్టాం. ఈ--కామర్స్ సంస్థల ద్వారా వినియోగదారుల ఇళ్లకు నేరుగా చేనేత వస్త్రాలను ఆప్కో ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నాం. ఆప్కోలో చేపట్టిన సంస్కరణలతో చేనేత అమ్మకాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఆప్కో చేపట్టిన సంస్కరణలు (డిజిటలైజేషన్)కు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక స్కోచ్ అవార్డు లభించింది.

నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నింపేలా కూటమి ప్రభుత్వం కీలకమైన ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుడుతోంది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ పథకాన్ని అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. మగ్గంపై నేసే నేతన్నలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ మగ్గాల నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయబోతున్నాం. ఈ పథకం ద్వారా ఏడాదికి మగ్గం నేతన్నలకు రూ.8,640లు, మరమగ్గం నేతన్నలకు రూ.21,600లు ఆదా అవుతుంది. 1,04,000 వరకూ చేనేత కుటుంబాలు ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి పొందుతాయి. ఈ పథకం అమలైతే నేతన్నలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందనడంలో సందేహం లేదు. 50 ఏళ్లు నిండిన చేనేతలకు రూ.4 వేల పింఛను ఇస్తున్నాం. 15శాతం రాయితీపై ముడి సరుకు రాయితీ పథకం అమలు చేస్తున్నాం. 2,640 మంది చేనేత కార్మికులకు ముద్ర పథకం కింద రూ.24.43 కోట్లు అందజేశాం. 2024 ఏప్రిల్ నుంచి 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు రూ.78.73 కోట్ల నగదు పరపతి సౌకర్యం కల్పించాం.

నేతన్నల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దీనిలో భాగంగా యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా నేతన్నల ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకుంటున్నాం. త్వరలోనే నేతన్న భరోసా పథకం కింద చేనేతలకు 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందించనున్నాం. గత వైసీపీ ప్రభుత్వం కంటే అదనంగా వెయ్యి రూపాయలు ఇవ్వనున్నాం. రాష్ట్రంలో నేతన్నల ఆదాయంతో పాటు చేనేత ఉత్పత్తుల పెంపునకు జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం) కింద రూ.14 కోట్లతో చీరాల, ఎమ్మిగనూరు, రాజాం--పొందూరులలో క్లస్టర్లు ప్రతిపాదించాం. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి)లో భాగంగా ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా చేనేత క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నాం. పిఠాపురంలో రూ.15.01 కోట్లు, మంగళగిరిలో రూ.22.35 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టులు ఏర్పాటు చేయబోతున్నాం. రాష్ట్రంలో చిన్న క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం (ఎస్.సి.డి.పి)లో భాగంగా రూ.10.44 కోట్లతో పది క్లస్టర్లను మంజూరు చేశాం. సహాయక క్లస్టర్లతో పాటు ఇతర క్లస్టర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నాం. చేనేత రంగ అభివృద్ధి కోసం ముడి సరుకులపై సబ్సిడీ, త్రిఫ్ట్ ఫండ్ అందజేస్తూ, ఆధునిక డిజైన్లపై శిక్షణ అందిస్తున్నాం. ఆధునిక పనిముట్ల కొనుగోలుకు 90శాతం వరకు సబ్సిడీ కల్పించడం ద్వారా కార్మికుల ఉత్పాదకతను పెంచుతున్నాం.

గత ప్రభుత్వ తీరు వల్ల ఆప్కో నష్టాల్లో కూరుకుపోయింది. ఆప్కో పేరుతో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.120 కోట్లను గత ప్రభుత్వం తీసుకొచ్చి, పక్కదారి పట్టించింది. దీనివల్ల ఆ సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ఆప్కోను గాడిలో పెడుతోంది. చేనేత సహకార సంఘాల బకాయిలను చెల్లిస్తున్నాం. చేనేత వస్త్రాలపై ఆప్కో, చేనేత సంఘాలకు జీఎస్టీ మినహాయింపు చేయాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నాం. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా ప్రత్యేక ఎగ్జిబిషన్లు నిర్వహించి 40--50 శాతం డిస్కౌంట్లతో చేనేత ఉత్పత్తులు విక్రయిస్తున్నాం. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఆప్కో షోరూమ్‌లలో అమ్మకాలు పెరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు, మంత్రి నారా లోకేశ్ దంపతులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేనేత వస్త్రాలను ధరిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. ప్రతి పండుగకు రాష్ట్ర ప్రజలందరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలకు తోడ్పడాలని పిలుపునిస్తున్నారు. కూటమి ప్రభుత్వ లక్ష్యం ఒక్కటే.. చేనేత కుటుంబాలు గౌరవమైన, ఆర్థిక భరోసాతో కూడిన జీవనం సాగించడం. ఇందుకోసం ఎన్ని కోట్లయినా వెచ్చించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సంసిద్ధంగా ఉన్నారు.

## చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు.. నలుగురికి తీవ్రగాయాలు

మొదటిపేజీ తరువాయి

చల్లపల్లి: కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో నలుగురు పోలీసులకు తీవ్రగాయాలయ్యాయి. మందుగుండు సామగ్రిని పోలీసులు బయట నుంచి తీసుకొచ్చి పీఎస్‌లో పరిశీలిస్తుండగా ఈ ఘటన చోటుచేసున్నట్లు సమాచారం. గాయపడిన వారిలో ఎస్సైతో పాటు పోలీసు వాహన డ్రైవర్ దుర్గాంజనేయులు, ఇద్దరు కానిస్టేబుళ్లు ఉన్నారు. వీరిని వెంటనే స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పేలుడు ధాటికి పీఎస్‌లోని ఫర్నిచర్, బయట నిలిపి ఉంచిన వాహనాలు దెబ్బతిన్నాయి. చల్లపల్లి సీఐ కేఎస్ రావు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

జిల్లా ఎస్పీతో మాట్లాడిన హోంమంత్రి

పీఎస్‌లో పేలుడు ఘటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించారు. జిల్లా ఎస్పీతో ఆమె మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాయాలపాలైన పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని అనిత ఆదేశించారు.

## ఇంద్రకీలాద్రిపై సిబ్బంది చేతివాటం.. బంగారాన్ని రోల్డ్‌గోల్డ్‌గా మార్చేందుకు యత్నం

మొదటిపేజీ తరువాయి

అసలైన బంగారాన్ని రోల్డ్ గోల్డ్‌గా మార్చేందుకు యత్నించారు. అనుమానంతో ట్రస్ట్ బోర్డు సభ్యులు తనిఖీలు చేయగా విషయం వెలుగుచూసింది. తనిఖీల్లో సిబ్బందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూ.1.25లక్షల విలువైన బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. బాధ్యులైన సిబ్బందికి ఉన్నతాధికారులు మెమోలు జారీ చేశారు. దీనిపై సమగ్ర విచారణకు ఆదేశించారు.

## రాష్ట్ర విభజన కంటే..
## వైకాపా పాలనతోనే ఎక్కువ నష్టం: నిమ్మల

మొదటిపేజీ తరువాయి

కర్నూలు: రాష్ట్ర విభజన, వైకాపా దివాలా పాలన అనంతరం ఇప్పుడిప్పుడే పరిస్థితి మెరుగవుతోందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సీఎం చంద్రబాబు ఎలా మెరుగుపరుస్తున్నారో వివరించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందన్నారు. కర్నూలు కలెక్టరేట్‌లో నిర్వహించిన బడ్జెట్ అవుట్ రీచ్ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్‌తో కలిసి నిమ్మల పాల్గొన్నారు."అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోంది. 2024 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వెంటిలేటర్‌పై ఉంది. రాష్ట్ర విభజన కంటే గత వైకాపా పాలనతోనే ఎక్కువ నష్టం జరిగింది. ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు అందిస్తున్నాం. అమరావతిని శాశ్వత రాజధానిగా నిర్మిస్తున్నాం. విధ్వంసమైన పోలవరాన్ని గాడిలో పెట్టాం. 2027 నాటికి పోలవరాన్ని పూర్తి చేసేలా పనులు చేస్తున్నాం. సంపద సృష్టిస్తూ.. ప్రజలకు సంపద పంచేలా చంద్రబాబు పాలన సాగుతోంది" అని నిమ్మల వివరించారు.

## త్వరలో తుళ్లూరులో
## క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం: బాలకృష్ణ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: క్యాన్సర్ చికిత్స అందరికీ అందుబాటులో ఉంచాలనేదే తమ లక్ష్యమని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆస్పత్రిలో అడ్వాన్స్ అల్ట్రాసౌండ్ సహా పలు పరికరాలు, అంబులెన్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు.

"బీడీఎల్ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని ఆస్పత్రికి విరాళంగా ఇచ్చారు. ఏఐ సాంకేతికత కలిగిన యంత్రం ఇది. తక్కువ సమయంలోనే స్కానింగ్ చేసి కచ్చితత్వంతో కూడిన ఫలితాలను అందిస్తుంది. దాతల సహకారంతో ఆస్పత్రిలో పేదలకు మెరుగైన సేవలు అందించగలుతున్నాం. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు, పారిశ్రామికవేత్తలు, దాతల సహకారంతో ఆస్పత్రి ఈ స్థాయికి చేరింది. త్వరలో దీన్ని విస్తరిస్తాం. ఏపీ రాజధాని పరిధి తుళ్లూరులో మరో వారం రోజుల్లో ఆస్పత్రి నిర్మాణం ప్రారంభిస్తాం" అని బాలకృష్ణ తెలిపారు.

## ఉద్యోగాలపై సీఎం రేవంత్‌రెడ్డివి కాకి లెక్కలు: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఆరు గ్యారంటీలను అమలు చేస్తామంటూ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర బడ్జెట్ డొల్ల అని.. అందుకే దానికి సంబంధించిన పత్రాలను చించివేశామని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

"తెలంగాణ ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ వ్యవహరిస్తోంది. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. కోటి మంది మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఇస్తామని చెప్పారు. ప్రభుత్వ మోసాన్ని తెలిపేందుకు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపాం. నీటిపారుదల శాఖ పద్దుపై చర్చ సమయంలో మమ్మల్ని సస్పెండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన నోటిఫికేషన్లు, ఉద్యోగాలపై నిలదీశాం. 16వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు సభలో ప్రభుత్వమే చెప్పింది. సీఎం రేవంత్ మాత్రం 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు కాకి లెక్కలు చెబుతున్నారు. శాసనసభలో సీఎం పహిల్వాన్ భాష మాట్లాడారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై మా పోరాటం కొనసాగుతుంది" అని హరీశ్‌రావు అన్నారు.

## ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం

మొదటిపేజీ తరువాయి



ట్యాంక్ బండ్ శివకు ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయం అందించారు. కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థికసాయంతో పాటు అతని కుమారుడు వేణుమాధవ్ కు హోం గార్డు ఉద్యోగ నియామకపత్రం అందజేసారు. ట్యాంక్ బండ్ పై ఎంతో మంది ప్రాణాలను కాపాడిన శివ గురించి ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి చేరింది. ట్యాంక్ బండ్ శివ దీన పరిస్థితిని అర్థం చేసుకున్న సిఎం అతడిని ఆదుకోవడానికి నిర్ణయించారు.ఉపాధి లేక కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న ట్యాంక్ బండ్ శివకు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. ట్యాంక్ బండ్ శివకు అవసరమైన సాయం అందించాలని కొద్ది రోజుల క్రితం అధికారులను ఆదేశించారు. ఉపాధి కోసం ట్యాంక్ బండ్ సమీపంలో ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని ట్యాంక్ బండ్ శివ కోరారున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు. శివ కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం చేతులమీదుగా సాయం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ట్యాంక్ బండ్ శివ, కుటుంబసభ్యులు.

## భారత ఎన్నికల తీరు
# మారాల్సిందే !

మొదటిపేజీ తరువాయి

వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్ధతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క ÷--రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా

తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శానసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.

## హర్మ్యూజ్‌లో అధికారికంగా
# టోల్ వసూలు..

మొదటిపేజీ తరువాయి

చమురు రవాణాకు కీలకమైన హర్మ్యూజ్ లో టోల్ వసూల్‌కు ఇరాన్ పార్లమెంట్ సెక్యూరిటీ కమిటీ ఆమోదముద్ర వేసింది. దీంతో అధికారికంగా ఇరాన్ ఆ జలసంధి గుండా ప్రయాణించే నౌకలపై ఇక నుంచి టోల్ వసూలు చేయనుంది. ఈ మేరకు హర్మ్యూజ్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఒక్కో చమురు ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ.18.90 కోట్లు వసూలు చేయనున్నారు. ఆ దేశ అధికారిక మీడియా ఐఆర్ఐబీ ఈ విషయాన్ని వెల్లడించింది.

హర్మ్యూజ్‌పై ఇరాన్ సార్వభౌమాధికారాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నట్లు ఐఆర్ఐబీ తెలిపింది. ఇందులో జలమార్గాన్ని పరిరక్షించే భద్రతా ఏర్పాట్లు, సముద్రయాన భద్రతను నిర్ధరించే చర్యలు, ఆర్థిక నిబంధనలు, అమెరికా, ఇజ్రాయెల్‌లకు చెందిన నౌకల రాకపోకలపై నిషేధం వంటివి ఉన్నాయని పేర్కొంది. ఐఆర్‌జీసీ (×=+జ) నిర్దేశించిన టోల్ (౹శీశ్రీశ్రీ టశీతీ ాాష్ట్రఱజూం) సిస్టమ్ నిబంధనలు పూర్తిచేసి ఇప్పటివరకు 26 నౌకలు హర్మ్యూజ్‌ను దాటినట్లు పేర్కొంది. ఇందుకోసం ఆయా నౌకలు సంబంధిత పత్రాలు సమర్పించి, క్లియరెన్స్ కోడ్‌లు పొందినట్లు తెలిపింది.

వ్యతిరేకించిన అమెరికా..

హర్మ్యూజ్‌పై ఇరాన్ తీసుకున్న నిర్ణయాన్ని అమెరికా తీవ్రంగా ఖండించింది. జలసంధిపై టెహ్రాన్ నియంత్రణను ప్రపంచ దేశాలు అంగీకరించబోవని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అన్నారు. 'ఇప్పుడు దేశాలు ఇతర దేశాలనే కాకుండా అంతర్జాతీయ జలమార్గాలను కూడా స్వాధీనం చేసుకొని, తమవిగా చెప్పుకోవచ్చనే కొత్త విధానం వచ్చింది' అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. మరోవైపు జలసంధిలో నౌకలపై టోల్ విధించడాన్ని జీ7 దేశాలు తప్పుబట్టాయి. నౌకాయాన స్వేచ్ఛను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నాయి.

అస్సాం (ూాంఋఎ) అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. భాజపా మంగళవారం మ్యానిఫెస్టోను విడుదల చేసింది. ఇందులో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)తో పాటు మహిళలకు నెలకు రూ.3వేలు అందిస్తామంటూ పలు హామీలు ప్రకటించింది. మొత్తం 31 హామీలతో కూడిన మ్యానిఫెస్టోను అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ (ుఱఎఎఱఎఎ దీఱంఎఋ ఝఋతీఎ), ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు నేతలు విడుదల చేశారు. కాగా.. 126 అసెంబ్లీ స్థానాలు ఉన్న అస్సాంలో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## మహిళలకు నెలకు రూ.3వేలు..

మొదటిపేజీ తరువాయి

మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలు..

రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్, ఎస్టీ ప్రాంతాలు మినహా.. అస్సాం అంతటా యూసీసీ అమలు

వరదరహిత రాష్ట్రంగా చర్యలు

బంగ్లాదేశీ మియాలు ఆక్రమించుకున్న భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడం

అరుణోదయ పథకం కింద మహిళలకు నెలకు రూ.3వేలు అందజేత

ఐదేళ్లలో 2 లక్షల మందికి ఉద్యోగాల కల్పన

లఖ్‌పతి దీదీ పథకం కింద 40లక్షల మంది మహిళలకు ప్రోత్సాహకాలు

## తెలంగాణలో 8 మంది అదనపు ఎస్పీలకు పదోన్నతి




హైదరాబాద్: రాష్ట్రంలో 8 మంది అదనపు ఎస్పీలకు.. ఎస్పీలుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతి పొందిన వారిని డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని తెలిపింది. ఈ మేరకు హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు.

# పారిశుధ్య పనులు, నీటి సరఫరా పకడ్బందీగా చేయాలి

**- వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ మెరుగైన సేవలు అందించాలి**
**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- పన్నులు 100 శాతం వసూలు చేయించాలి**
**- వేములవాడ మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ హాజరు**

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ -01 వేములవాడ

వేములవాడ మున్సిపల్ పరిధిలో నిత్యం పారిశుధ్య పనులు, నీటి సరఫరా పనులు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. అందరి సహకారంతో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేశామని, నూతన సభ్యులకు




అభినందనలు తెలియజేసారు. వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.బడ్జెట్ మీటింగ్ చాలా కీలకమని, రెవెన్యూ వ్యయంలో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, కరెంట్ బిల్లులు, రుణాల చెల్లింపు, పారిశుధ్య పనులకు చెల్లింపులు, ఇతర ఖర్చులు ఉంటాయని, తప్పనిసరిగా 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, సంరక్షణకు ఖర్చు చేయాలని సూచించారు. మున్సిపల్ మొత్తం బడ్జెట్ లో 1/3 శాతం విలీన గ్రామాలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలని తెలిపారు. మున్సిపల్ కార్మికులందరికీ వెంటనే బీమా చేయించాలని కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపల్ కు రావాల్సిన పన్నులు 100 శాతం వసూలు చేయడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తే 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్ వార్డ్ సభ్యులు తమ పరిధిలో ఇంటి, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసేందుకు సహకరించాలని, అన్ని షాప్ లు లైసెన్స్ తీసుకునేలా చూడాలని సూచించారు. మున్సిపల్ నిధులతో నిర్మించిన భవనాలు అన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రతి రోజు పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. తడి చెత్తను ఎరువుగా చేసి విక్రయించాలని, పొడి చెత్తను విక్రయిస్తే బల్దియాకు ఆదాయం వస్తుందని తెలిపారు. పార్క్ లు, వైకుంఠధామాలు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. వేములవాడ గుడి చెరువు బండ్ పార్క్ ప్రారంభానికి సిద్ధం అవుతుందని, నిర్వహణ పక్కాగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. డీఆర్ సీసీ కేంద్రం పక్కాగా నిర్వహించాలని సూచించారు. నాంపల్లి గుట్టపై ఎయిర్ ఫోర్సు యుద్ధ విమానం ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తాగునీటి సమస్య రాకుండా వార్డు సభ్యులు, అధికారులు చూసుకోవాలని తెలిపారు. ఏమైనా మరమ్మత్తు ఉంటే చేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ జయంత్ కుమార్, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సి సి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం.

**- సిద్దిపేట జిల్లా దుబ్బాక లో అభివృద్ధి జోరు.**
**- 18 వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం.**

మెకార్తి దినపత్రిక ఏప్రిల్.01.సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



ఈరోజు గౌరవనీయులు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి . మార్గదర్శకత్వంలో, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక మున్సిపాలిటీలో 18 వ వార్డు అభివృద్ధి కోసం సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించబడ్డాయి. ఈ సందర్భంగా 18వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి నరేందర్ గారు మాట్లాడుతూ, వార్డు ప్రజలకు డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, రోడ్ల వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఇబ్బంది వచ్చినా తాను ముందుండి పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్, శ్రీరామ్ సురేందర్, లక్ష్మణ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**- పాత కార్మిక చట్టాలను పునరుదరించాలి**
**- రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, ఆధ్వర్యంలో నిరసన**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 01సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కార్మికుల కష్టాలను గాలికి వదిలిపెట్టి కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల అభివృద్ధికి అనుకూలంగా పాలన సాగిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్.లను వెంటనే రద్దుచేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట్ మావో, సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం చేర్యాల పాత స్టాండ్ వద్ద లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వెంకట్ మావో, శోభ మాట్లాడుతూ కార్మికుల హక్కులనుబలహీనపడుతున్న నాలుగు లేబర్



కోడ్స్ తక్షణం రద్దు చేయాలన్నారు, లేబర్ కోడ్స్ అమలు ద్వారా ఉద్యోగ భద్రత తగ్గించడం, ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ను ప్రోత్సహించడం, కాంట్రాక్టు విధానాన్ని విస్తరించడం, సమ్మె హక్కును పరిమితం చేయడం, యాజమాన్యానికి అధిక అధికారాలు ఇవ్వటం వంటి చర్యలు కార్మికుల జీవన భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. ఎనిమిది గంటల పని దినం హక్కును కాపాడాలని స్థిరమైన ఉద్యోగాలు ఇవ్వాలని పిక్సుడు టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానాన్ని రద్దు చేయాలన్నారు, 26 వేల రూపాయల కనిస వేతనాలు చట్టబద్ధంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు, ప్రతి కార్మికుడికి సామాజిక భద్రత హామీ ఇస్తూ ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలన్నారు. ప్రమాద బీమా వంటి కనీస అవసరాలు తీర్చాలన్నారు.ఈ లేబర్ కోడ్స్ ను అమలు చేయడం వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,లేనిచో రైతులను,కార్మికులను, వ్యవసాయ కార్మికలను అందరినీ ఏకం చేసి ఉద్యమాలు,పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు అముదాల నర్సిరెడ్డి, తుప్పతి రాజు,రాళ్లబండి నాగరాజు, బండకింది అరుణ్, పోలోజు శ్రీహరి, రేపాక కుమార్,నంగి మైస్సయ్య,తుమ్మలపల్లి అనిల్,బియ్య సిద్దులు, తుమ్మలపల్లి అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- 4వ వార్డులో ప్రారంభించిన సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 01 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కొమురవెల్లి మండలం అయినాపూర్ 4వ వార్డులో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ దోర్కాస్ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం డైరెక్టర్ పిన్నింటి సరోజనరెడ్డి ఆర్గనైజర్ పిన్నింటి స్టాన్లీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ కోరారు ఈ సందర్భంగా కుట్టు శిక్షణ కేంద్రాన్ని వార్డు సభ్యులు పిన్నింటి రేఖ రత్నంతో కలిసి సర్పంచ్ కళ్యాణి కృష్ణ ప్రారంభించి మాట్లాడుతూ కృషి పట్టుదల క్రమశిక్షణతో ఏదైనా సాధించగలమని మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలనదే లక్ష్యంతో దార్కోస్ సంస్థ ఈ కేంద్రం ప్రారంభించారని మహిళలు యువతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మడికొండ బాల నరసయ్య, వార్డు సభ్యులు గనెబోయిన మౌనిక శివ,దొమ్మాట అజిత్ రెడ్డి,మొగుళ్ళ ప్రశాంత్, దండు శ్రీనివాస్,దండు రవీందర్,లంబ సంధ్యశ్రీకాంత్ వేముల అంజయ్య,మల్లం మానస స్వామి,కొమ్ము కవిత రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ దండు రాజు తదితరులు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# లాలా గూడ వర్క్ షాప్ అధికారులు, సూపర్వైజర్ల, సిబ్బంది కృషి తోనే రైల్వే బోర్డు అద్భుతమైన విజయం

**ఒక జట్టుగా సమిష్టి కృషి అంకిత భావంతోనే సాధ్యం**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 01 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

రైల్వే బోర్డు లక్ష్యాలను(2025-26) సంవత్సరంలో విజయవంతంగా సాధించడంలో లాలాగూడ వర్క్ షాప్ అధికారులు, సూపర్వైజర్లు, సిబ్బంది అందించిన కృషి అభినందనీయమనీ ఎస్ సి ఆర్ ఈ సంఘ్ (లాలాగూడ వర్క్ షాప్) డివిజనల్ సెక్రెటరీ అరుణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంకితభావం,నిబద్ధతతో పని చేయడంతోనే అద్భుతమైన విజయం సాధించ గలిగారని కొనియాడారు . సాధారణ పని వేళలకు మించి వారాంతం, సెలవు దినాల్లో ఎంతో కష్టపడి కృషిని సాధించిన తీరు నిబద్ధతను, వృత్తి నైపుణ్యాన్ని స్పష్టం చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ విజయం ఒక జట్టుగా మీ సమిష్టి అంకిత భావం, క్రమశిక్షణ ఐక్యతకు నిదర్శనం కలిగిస్తుందని తెలిపారు. అదే విధంగా సి డబ్ల్యు ఎమ్ సుమనా , డిప్యూటీ సిఎంఈ మురళి, వికాస్ దూబే , డిప్యూటీ సి ఈ, ఏ డబ్ల్యు ఎం , సూపర్వైజర్లు కార్మికులు అందించిన నిరంతర మద్దతు, మార్గదర్శకత్వం ప్రోత్సాహానికి ఎస్ సి ఆర్ ఈ సంఘ్ కృతజ్ఞతలు తెలుపుతుందని వెల్లడించారు. ఈ విశేషమైన విజయం మొత్తం బృందాన్ని ప్రేరేపించడంలో , నడిపించడంలో వారి నాయకత్వం కీలకపాత్ర పోషించిందని అన్నారు. ఈ విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ.. రాబోయే సంవత్సరంలో మరిన్ని గొప్ప మైలురాళ్లను సాధించేందుకు ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని



ఆకాంక్షించారు.కార్మికులకు సూపర్వైజర్లకు అధికారులకు సంఘ తరపున అభినందనలు తెలుపుతున్నాము లాలాగూడ సంఘ్ చైర్మన్ ఆదం చంద్రశేఖర్, డిప్యూటీ డివిజనల్ సెక్రెటరీ మాడిశెట్టి నరేష్, సిడబ్ల్యుసి మెంబర్ చంద్రకళ మరియు సంఘ ఆఫీస్ బేరర్స్ బీసీ మెంబర్స్ ఆక్టివ్ మెంబర్స్ మహిళా మెంబర్స్.

# ఆడబిడ్డ వివాహానికి టేక్ మంచాలు వితరణ అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 01 ఇల్లంతకుంట మండల రిపోర్టర్ ఎల్ రాజు



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో పెద్దలింగపూర్ గ్రామంలో పేద కుటుంబ పయ్యావుల.మల్లేశం - రజిత కుతూరు మానస - ప్రశాంత్ వివాహనికి టేక్ మంచాలు 10000 పది వేల రూపాయల వస్తువులను బి టి ఆర్ (బేశీద్రం తిరుపతి రెడ్డి ) ఫౌండేషన్ ద్వారా సహాయం అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహలకి ఎల్లపుడు కళ్యాణ కానుకలు, సహాయాలు అందిస్తూనేవుంటామన్నారు. గ్రామాలలో యువకులు , సేవా ప్రతినిధులు సమాచారమాందించలన్నారు. ఈ సహాయ సేవా పుణ్య శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు నాయకులు పయ్యావుల.నవీన్ కేతిరెడ్డి.నవీన్ రెడ్డి , పలుమారి.రవి బనసాని.సాయి గజ్జల.శ్రీనివాస్ ఎద్దు.నాగరాజ్ కీర్తీ.రాజు ఎద్దు.మదు ఇళ్ళంతకుంట.సిద్దు పయ్యావుల.వేణు ఎద్దు.శ్రీనివాస్ కుమ్మరవేని.మహేందర్ ఎద్దు.వేణు సంకటి.రమేష్ ఎద్దు.నాగరాజ్ కొమ్ముల.నరేష్ , రాజేష్ మోహన్ తదితరులు నూతన వధువును ఆశీర్వదించినారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్:

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 01 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

పెళ్లిరోజు పురస్కరించుకొని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని మొక్కలు నాటిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,హరిత సేన సభ్యులు బత్తిని కమల్ గౌడ్ పద్మ మరియు మాజీ సర్పంచ్ చిందం రమేష్ జాహ్నవి .మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం తడగొండ గ్రామంలోనీ మున్నూరుకపు సంఘం ఆవరణలో పెళ్లి రోజు పురస్కరించుకొని మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చిందం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన హరిత హారం కార్యక్రమాన్ని చేపట్టి గ్రామ గ్రామాన మొక్కలు నటించారు దానికి అనుగుణంగా మాజీ రాజ్యసభ




సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అనే కార్యక్రమంతో దేశ విదేశాల్లో సైతం మొక్కలు నాటి భావితరాలకు భవిష్యత్తును అందించాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా మా పెళ్లి రోజు సందర్భంగా మొక్కలు నాటడం సంతోషంగా ఉందని తెలిపారు కమల్ గౌడ్ మాట్లాడుతూ మా పెళ్లి రోజు పురస్కరించుకొని మొక్కలు నాటడం జరిగింది అలాగే శుభకార్యం ఏదైన సరే అందులో భాగంగా మొక్కలు నాటి పర్యావరణానికి మీ వంతుగా తోడ్పడాలని కోరుకుంటున్నాను ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సింగరి రమేష్ వర్డ్ మెంబర్ బుర్ర రాజు మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వచ్చే మూడేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ రుణాలు బట్టి.

మే కార్తి దినపత్రిక ఏప్రిల్ 01 అక్బర్ పేట్. భూంపల్లి రిపోర్టర్.బాస బాలకిషన్.




సిద్దిపేట జిల్లా.తెలంగాణ మహిళా సంఘాలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కగుడ్ న్యూస్ చెప్పారు వచ్చే మూడేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చే దిశగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు వీలైతే ఈ మొత్తాన్ని లక్షణారకోట్లకు పెంచుతామని ప్రకటించారు మంగళవారం ప్రజా భవన్ లో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు ఇప్పటికే రూపాయలు 57000 కోట్లను అందజేశామని వాటిపై ప్రభుత్వం వడ్డీ భరిస్తూ రూపాయలు 13 29 కోట్లను చెల్లించిందని తెలిపారు ఐదేళ్లలో రూపాయలు పదివేల కోట్ల వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు.

# గ్రామాల్లో సామాజిక మార్పే లక్ష్యం:'మన పోలీస్ మన ఊరు' కార్యక్రమాన్ని ప్రారంభించిన సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్, ఐపిఎస్.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 01 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్దిపేట జిల్లాలోని గ్రామాలను మరింత సురక్షితంగా, పటిష్టంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్, 'మన పోలీస్ మన ఊరు' అనే వినూత్న సామాజిక పోలీసింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రజల రక్షణ అనేది అందరి సమిష్టి బాధ్యత అనే నినాదంతో ఈ కార్యక్రమం రూపొందించబడింది. "మన పోలీస్ - మన ఊరు" కార్యక్రమంలో భాగంగా సిపి రాయపోల్ మండలంలోని తిమ్మక్కపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కమిషనర్ కి ఘనస్వాగతం పలికారు.పర్యటనలోని ముఖ్యాంశాలు:గ్రామానికి చేరుకున్న కమిషనర్ మొదటగా హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం "సిద్దిపేట సురక్ష నేత్ర" కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన 16 సీసీటీవీ కెమెరాలను ఆమె ప్రారంభించారు. ఎల్లమ్మ, పెద్దమ్మ దేవాలయాల సమీపంలో గ్రామస్తులతో కలిసి కమిషనర్ 100కు పైగా మొక్కలను నాటారు. సిద్దిపేట పోలీస్ బృందం మరియు గ్రామ యువత మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్‌ను ఆమె ప్రారంభించి, ఆటను తిలకించారు. తర్వాత, తిమ్మక్కపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాల విద్యార్థులతో ముచ్చటించరు, విద్యార్థులందరికీ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు.గ్రామస్తులను ఉద్దేశించి కమిషనర్ ప్రసంగం:ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సిద్దిపేట పోలీసులకు ఘనస్వాగతం పలికిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలు తమ వృద్ధ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్నట్లు అనేక ఫిర్యాదులు అందుతున్నాయని, తల్లిదండ్రులను గౌరవించడం మరియు వారిని సంరక్షించడం ప్రతి బిడ్డ బాధ్యత అని సూచించారు. యువతను మద్యానికి దూరంగా ఉంచే బాధ్యతను గ్రామస్తులు తీసుకోవాలని, వారికి కౌన్సెలింగ్ ఇచ్చి సరైన మార్గంలో నడిపించాలని కోరారు. పోలీస్ శాఖ కేవలం చట్టాన్ని అమలు చేసే సంస్థ మాత్రమే కాదని, ప్రజలతో కలిసి మెరుగైన సమాజాన్ని నిర్మించే భాగస్వామి అని ఆమె పేర్కొన్నారు. ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

రాబోయే 9 నుండి 10 నెలల్లో సిద్దిపేట జిల్లాలో 25 నుండి 30 "సురక్షిత గ్రామాలను" తయారు చేయడమే తన లక్ష్యమని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. "ఇది కేవలం మరో పోలీస్ కార్యక్రమం కాదని, ఇది ప్రజలతో మేము ఏర్పరుచుకుంటున్న ఒక బంధం. 'మన పోలీస్ మన ఊరు' ద్వారా మేము ప్రజల వద్దకు ఒక అధికారిక యంత్రాంగంలా కాకుండా, మీ అభివృద్ధిలో భాగస్వాములుగా వస్తున్నాము. మేము మిమ్మల్ని ప్రశ్నించడానికి కాదు, మీ బాధలను వినడానికి వచ్చాము. సురక్షితమైన గ్రామాలు, ఆరోగ్యవంతమైన యువత, మరియు బలమైన సమాజమే మా లక్ష్యం." అని సిపి అన్నారు.

ఈ మిషన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సిపి కోరారు. కార్యక్రమం ముగిసిన అనంతరం సిపి రష్మీ పెరుమాళ్ గ్రామస్తులతో కలిసి భోజనం చేస్తూ గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

మేకార్తి దినపత్రిక ఏప్రిల్1 గంభీరావుపేట మండల రిపోర్టర్



గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొగులాల దేవరాజ్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మొగులాల దేవరాజ్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని, గ్రామంలో పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం మరియు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్, నాయకులు అక్క పల్లి బాలయ్య, తిరుపతి గౌడ్, నాగరాజుగౌడ్, వేషాల వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

# ఐడీఓసీలో డీఎల్టీసీ సమావేశం

**- అధికారులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష**

మేకార్తి దినపత్రిక,ఏప్రిల్ -01 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



డిస్ట్రిక్ట్ లెవెల్ టెలికాం కమిటీ (డీఎల్టీసీ) సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ భారత్ నిధి( డీ బీ ఎన్), రికగ్నిషన్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్, టెలికాం టవర్లకు విద్యుత్ సరఫరా, భారత్ నెట్ ఇన్ఫ్రా, కాల్ బీ ఫోర్ యూ డీజీ మొబైల్ అప్లికేషన్ తదితర అంశాలపై సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు.రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులు చేపడుతున్న సందర్భంగా ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా టీ ఫైబర్, బీ ఎస్ ఎన్ ఎల్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, టీ ఫైబర్, బీఎస్ ఎన్ఎల్ అధికారులు, మిషన్ భగీరథ, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గంభీరావుపేట లో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**- సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్...**
**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో ...**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 1 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల లబ్ధిదారులకు బుధవారం రోజుమొత్తంగా 79 చెక్కులు సీయం సహాయ నిధుల నుండి 3 కోట్ల 16 లక్షల రూపాయల విలువైన చెక్కులను బుధవారం రోజు గంభీరావుపేట మండల కేంద్రంలో గల షాది ఖానా ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ మరియు మేజర్ గ్రామపంచాయతీ గంభీరావుపేట సర్పంచ్ మల్లు గారి పద్మ,నర్సాగౌడ్ వారి ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడబోయిన ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శనిగరం గౌరీ శంకర్, మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య, నిశాంత్ ,నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంగ్లా రాజు, రాజ మల్లయ్య, గోపగారి లక్ష్మీనారాయణ, యువ కాంగ్రెస్ నాయకులు దేశెట్టి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కొత్త అడ్మిషన్లకై ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల ప్రచారం

మేకార్తి దినపత్రిక ఏప్రిల్1 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-20 27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు పెంపొందించడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల బృందం విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ .వి.విజయలక్ష్మి గారు మాట్లాడుతూ, దోస్తు ద్వారా అడ్మిషన్ పొందడానికి గంభీరావుపేట పరిసర ప్రాంత గ్రామాలలోని విద్యార్థులను మరియు తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిల్లలను చేర్పించాలని అధ్యాపకుల కు సూచించారు. 2026 -27 విద్యా సంవత్సరానికి బీఏ, బీకాం, బీఎస్సీ ఎంపీసీ, బి ఎస్ సి బి జెడ్ సి ప్రథమ సంవత్సర కోర్సుల్లో చేరాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే చదువు మానేసిన ( డ్రాప్ అవుట్ ) విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలలో చేరిన విద్యార్థులకు అదనపు ఫీజులు లేవని, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ సౌకర్యాలు, ఉపకార వేతనాలు, సైన్స్ ల్యాబ్, అనేక సౌకర్యాలతో గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మీకు



అందుబాటులో ఉన్నాయని వివరించారు. నెట్, సెట్, పిహెచ్డి వంటి ఉన్నత అర్హతలు కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన అందిస్తారని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.ఎం.ప్రభాకర్, × తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్టిఫికెట్ కోర్సుల ప్రారంభం

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ గంభీరావుపేట మండల రిపోర్టర్

గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పాక ధర్మపురి భారత రాజ్యాంగం పైన, కెమిస్ట్రీ అధ్యాపకురాలు ఫుడ్ అడల్ట్రేషన్ పైన సర్టిఫికెట్ కోర్సును కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్ అధ్యక్షతన ప్రారంభించారు అధ్యాపకులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం, పరిపాలన విధానాలు, ప్రాథమిక హక్కులు విధులు ఆదేశిక సూత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధి విధానాలు యొక్క బాధ్యత గురించి ఈ సర్టిఫికెట్ కోర్సులో వివరించడం జరుగుతుందని వివరించారు



ఈ కోర్స్ వలన విద్యార్థులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే అనేక విద్యా ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని తెలియజేశారు .రసాయన శాస్త్ర అధ్యాపకురాలు మాట్లాడుతూ ఆహార కల్తీ గుర్తించడం మరియు నివారణ పై అవగాహన కల్పించడం. రైతులకు ఆర్గానిక్ ఆహార పదార్థాల ఉత్పత్తి గురించి అవగాహన కల్పించడం ఈ సర్టిఫికెట్ కోర్స్ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ సర్టిఫికెట్ కోర్సులు 30 రోజుల కోర్స్ అని హాజరైన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరుగుతుందని వివరించారు. ఇది కార్యక్రమంలో కళాశాల ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు టీఎస్ కేసి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్ కుమార్. డాక్టర్ ఆది విష్ణు, డాక్టర్ కె వి బిక్షమయ్య, మనోహర్ సుచరణ్,శ్రీనివాస్, తదితర అధ్యాపక విద్యార్థులు పాల్గొన్నారు

# వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ.





మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 01 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

అయ్యప్ప స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చేర్యాల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త ఆధ్వర్యంలో వేద పండితులు చైతన్య శర్మ, నాగరాజ్ శర్మ, రాజు శర్మ వేద మంత్రోచ్చరణల మధ్య పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఉదయం అయ్యప్ప స్వామి అభిషేకం,గణపతి పూజ, పుష్పార్చన, మంత్ర పూజ కార్యక్రమాలతో పాటు స్వామి వారికి ఎంతో వైభోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయం నుంచి మంగళ వాయిద్యాలు, అయ్యప్ప భక్తుల శరణ ఘోషతో ఆలయం ఆవరణలో అయ్యప్ప స్వామి వారి పల్లకి సేవ నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆలయం మార్మోగింది. ఈ మహాపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద ఎత్తున స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక.



**- 20 వ వార్డు సభకు ఆహ్వానం**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 01 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని సి యం రేవంత్ రెడ్డి గారి ఆదే శానుసారంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో 20 వ వార్డు లో తేదీ 02/04/2026 రోజున ఉదయం 10 గంటలకు చేనేత సంఘం లో వార్డు సభ కలదు ఇట్టి సభలో ప్రజలందరూ పాల్గొని సభను విజయవంతం చేయగలరు కోరుతున్నాము . మీ దుబ్బాక మున్సిపాలిటీ 20 వ వార్డు కౌన్సిలర్. ఐ. అఖిల సాయి తేజ గౌడ్.

# అమ్రాబాద్ మండల కేంద్రంలో పెద్దపులి దాడిలో పాడి ఆవు మృతి

**- ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితుడు**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమలాపాల్ మండలం మన్ననూర్ సమీపంలోని అటవీ ప్రాంతంలో పాడి ఆవుపై పెద్దపులి దాడి చేసింది. వివరాల్లోకి వెళితే మన్ననూరు గ్రామానికి చెందిన రైతు చిన్న కృష్ణయ్యకు చెందిన వాడి ఆవుపై అటవీ ప్రాంతంలో పెద్దపులి దాడి చేయడంతో ఆవు మృతి చెందింది. సుమారు రూ.60 వేల నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. విశాఖ అధికారులు మరియు ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు. అటవీ శాఖ అధికారులు పులి దాడి చేసినటువంటి ఘటన స్థలాన్ని పరిశీలించి పులి అడుగుజాడలను సేకరించారు. పులి సంచారంతో స్థానిక గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి సమయంలో పొలం పనులకు వెళ్లే రైతులు అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు.

# కిన్నెరసాని గురుకులంలో 'ఇనుము' మాయం.. టెండర్లు లేకుండానే స్క్రాప్ విక్రయం!

**- నిబంధనలకు విరుద్ధంగా లక్షల విలువైన ఐరన్, ఫర్నిచర్ విక్రయం**
**- ఐటీడీఏ నిధులతో మరమ్మతులు.. పాత సామాగ్రిపై ప్రిన్సిపాల్ 'కన్నేసిన' వైనం**
**- 'మా ఇష్టం.. ఎవరికీ జవాబు చెప్పం' అంటూ ప్రిన్సిపాల్ చిందులు**

మేకార్తి దినపత్రిక





ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలలోని పాత సామాగ్రిని (స్క్రాప్) విక్రయించాలంటే బహిరంగ టెండర్లు పిలవాలి, ఉన్నతాధికారుల సమక్షంలో వేలం వేయాలి. కానీ, పాల్వంచ మండలంలోని కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల లో మాత్రం ఇవేవీ పట్టవు. 'మా స్కూలు.. మా ఇష్టం' అన్నట్లుగా ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్న తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. లక్షల రూపాయల విలువ చేసే ప్రభుత్వ ఆస్తిని కారుచౌకగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరమ్మతుల మాటున మాయాజాలం ఇటీవల ఐటీడీఏ ద్వారా పాఠశాల డైనింగ్ హాల్ మరియు ఇతర మరమ్మతుల కోసం రూ. 25 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ పనుల్లో భాగంగా పాత రేకులు, వాటి కింద ఉన్న బరువైన ఐరన్ పైపులు, యాంగ్యులర్లు, పాత బెంచీలు, కుర్చీలు వంటి సామాగ్రిని తొలగించారు. వీటి విలువ మార్కెట్ ధర ప్రకారం లక్షల్లో ఉంటుందని అంచనా. అయితే, ఎలాంటి టెండర్ ప్రక్రియ లేకుండా, కనీసం జీఎస్టీ కూడా లేని ఒక వ్యక్తికి ఈ సామాగ్రిని గుట్టుచప్పుడు కాకుండా అప్పగించినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా విస్తుపోయే సమాధానం వచ్చింది. "మా స్కూల్ వస్తువులు మేము ఇచ్చుకుంటున్నాం.. ఏ అధికారితో మాకు సంబంధం లేదు.. మా ఇష్టం వచ్చినట్లు చేస్తాం" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ ఆస్తిని విక్రయించేటప్పుడు సంబంధిత శాఖాధికారుల పర్యవేక్షణ ఉండాలి. కానీ ఇక్కడ ఎంత మొత్తం స్క్రాప్ బయటకు పోయింది ఎంత ఆదాయం వచ్చింది అన్నదానిపై ఎలాంటి స్పష్టత లేదు. ప్రభుత్వ ఆస్తిని అమ్ముకుంటున్నా ఉన్నతాధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అసలు టెండర్ ప్రక్రియలో ఎంతమంది పాల్గొన్నారు? ఎవరికి ఏ ప్రాతిపదికన ఈ పని అప్పగించారు అనే విషయాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సర్క్యులర్ల పేరుతో పనులు చేస్తూ, పాత సామాగ్రిని మాత్రం సొంత ఆస్తిలా అమ్ముకోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు

**- ఘనంగా సన్మానించిన ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ఆర్టీసీ డిపోలో ఒకేరోజు నలుగురికి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అచ్చంపేట డిపోలో పనిచేస్తున్న కార్మికులు నారుమొల్ల బాలస్వామి, తిరుపతయ్య, కృష్ణ, వెంకటయ్యల ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి జీవితంలో ఉద్యోగ విరమణ తప్పదని ఆయన తెలిపారు. ఉద్యోగ విరమణ తీసుకుంటున్నటువంటి నారుమళ్ళ బాలస్వామిని టిడబ్ల్యూజేఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దుమార్ల భాస్కర్ పూలమాలలతో శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యోగ కార్మిక సంఘాల నాయకులు వారిని ఘనంగా పూలమాలలు వేసి శాలవాలతో సత్కరించారు.

# బిఆర్ఎస్ నుండి తెలంగాణ జాగృతిలోకి... కూర సురేష్ పటేల్.

మేకార్తి దినపత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ సెక్రటరీ గా పనిచేస్తున్న ప్రస్తుత బిఆర్ఎస్ నాయకుడు కూర సురేష్ పటేల్, మంగళవారం రోజు హైదరాబాదులోని జాగృతి కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు వీరితోపాటు, ఎర్ర నరసయ్య, రంగారావు, ఉన్నారు,కూర సురేష్ పటేల్ మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గం అభివృద్ధి ముఖ్యమని, తెలంగాణ జాగృతి వల్ల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.బిఆర్ఎస్ విడిచిన కీలక నేత.. మున్నూరు కాపు సామాజిక వర్గం నేత.2001తెలంగాణ పోరాటం నుండి తెలంగాణ ఉద్యమకారుడు బీసీ మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ముద్దుబిడ్డ, బి ఆర్ ఎస్ పార్టీని వీడడం.. చర్చనీయంగా మారిపోయింది.. ప్రస్తుతం రాష్ట్ర మున్నూరుకాపు ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తున్న ముఖ్య నాయకుడు మండలంలో అత్యధిక జనాభా గలిగిన మున్నూరుకాపు సామాజిక వర్గం నేత రాష్ట్రంలో ప్రముఖులు మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లా నాయకులు ప్రజాప్రతినిధు లతో పాటు మంచి పట్టున నాయకుడు ఇప్పుడు జన జాగృతి పార్టీలోకి చేరడం బి ఆర్ ఎస్ కు పెద్ద ఎదురు దెబ్బ అని చెప్పుకోవచ్చు, సామాజిక



వర్గం న్యాయం జరుగుతలేదని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఉద్యమం నుండి ఇప్పటివరకు 2001 నుండి 2026 వరకు పార్టీలో కీలకంగా పని చేసినప్పటికీ బీసీ సామాజిక వర్గానికి అందులో మున్నూరు కాపు సామాజిక వర్గానికి గుర్తింపు రాలేదని, దానికి తోడు ఒక పార్టీ కార్యకర్త ఎన్ని సంవత్సరాలు పని చేసినప్పటికీ ఒక ఎమ్మెల్యే ను నేరుగా కలవకపోవడం సమస్య చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్న ఎంతోమంది ఉన్నారని, సరియైన గుర్తింపు లేక పార్టీ వీడినట్టు సమాచారం.

# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే నియమాకం

**- బాలరాజు నియమాకంపట్ల హర్షం వ్యక్తం చేసిన బిజెపి శ్రేణులు**

మేకార్తి దినపత్రిక



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర నాయకత్వం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. గత కొంతకాలంగా బిజెపిలో క్రియాశీలకంగా పనిచేస్తున్న బాలరాజు రాజకీయ అనుభవం నియోజక వర్గంలో ఆయనకున్న పట్టణం గుర్తించి పార్టీ ఈ కీలక బాధ్యతను అప్పగించింది. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన బిజెపి రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గం తో పాటు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో బిజెపిని బలోపేతం చేసేందుకు ప్రజల సమస్యలపై పోరాడేందుకు శాయశక్తుల కృషి చేస్తానని ఆయన తెలిపారు బాలరాజు నియామకం పట్ల బీజేపీ శ్రేణులు ఆయన అభిమానులు కార్యకర్తలు హర్ష వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ఆర్మూర్‌లో ఈద్ మిలాప్ సామరస్యానికి పిలుపు

మేకార్తి దినపత్రిక




ఆర్మూర్‌లో జమాత్-ఎ-ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రముఖులు శాంతి, ఐక్యతపై సందేశాలు అందించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గౌస్ రహ్మాన్ మాట్లాడుతూ సమాజంలో అపోహలను తొలగించి పరస్పర సంబంధాలను బలపరచాలని, ఖురాన్ మానవాళికి మార్గదర్శకమని పేర్కొన్నారు.జమాత్-ఎ-ఇస్లామీ హింద్ తెలంగాణ శాసన సభ్యుడు ఎం.ఎన్. బేగ్ జాహిద్ అధ్యక్షత వహిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మతాల మధ్య సౌహార్దాన్ని పెంపొందిస్తాయని అన్నారు.బీజేపీ కౌన్సిలర్ యామద్రి భాస్కర్, గోల్గొథ చర్చి పాస్టర్ రత్నం, అంబేద్కర్ యోజన సంఘం అధ్యక్షుడు లింగన్న తదితరులు మాట్లాడుతూ అన్ని మతాలు శాంతినే బోధిస్తాయని, పరస్పర గౌరవం అవసరమని పేర్కొన్నారు.జమాత్-ఎ-ఇస్లామీ హింద్ ఆర్మూర్ టౌన్ అధ్యక్షుడు అస్లం బిన్ ముహ్సిన్ తన ప్రసంగంలో జమాత్-ఎ-ఇస్లామీ హింద్ ఎల్లప్పుడూ శాంతి సందేశాన్ని వ్యాప్తి చేస్తుందని తెలిపారు. సమాజంలో అన్ని మతాలను కలుపుకొని ముందుకు తీసుకెళ్లడం, మానవ సేవే ప్రధాన లక్ష్యమని, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ గోనే లహరి రఘు గారిని ప్రత్యేకంగా సన్మానించారు. అనంతరం తాజాగా ఎన్నికైన కౌన్సిలర్లకు శాలువా కప్పి మోమెంటోలు అందజేసి సన్మానం చేశారు.సయ్యద్ రషీద్ అలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చివరగా మర్కజీ కమిటీ మరియు ఇతర కమిటీలకు చెందిన నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు కూడా సన్మానం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 01 ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా:ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి కింద చెక్కుల పంపిణీ....బాధిత కుటుంబాలకు అందించడం జరిగింది సుమారుగా మండలంలో 40 చెక్కుల గాను 24 లక్షల రూపాయల చెక్కులను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు ఉపసర్పంచ్ తాళ్ల విజయ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను గాలికి వదిలేసింది :మాజీ మంత్రి కొప్పుల

**- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీ విద్యార్థులపై చిన్న చూపు ఎందుకు : మాజీ మంత్రి కొప్పుల**

మేకార్తి దినపత్రిక

జగిత్యాల ఎస్టీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులను చితకబాదడం, మంచిర్యాల జిల్లా చెన్నూరు సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో విద్యార్థిని మరణం వంటి సంఘటనలపై కాంగ్రెస్ సర్కార్ పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి చెందినవని, గురుకుల వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తోందని విమర్శించారు జగిత్యాల ఎస్టీ హాస్టల్ ఘటన వారం రోజుల క్రితం జగిత్యాల ఎస్టీ బాలుర హాస్టల్‌లో కామాటి శ్రీనివాస్ అనే వ్యక్తి మద్యం మత్తులో రాత్రి పడుకున్న విద్యార్థులను చీపురుతో చితకబాదడాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ ఘటన వారం రోజుల క్రితం జరిగిందని దాన్ని దాచే ప్రయత్నం చేశారని, అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు మంచిర్యాల జిల్లా చెన్నూరు సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 7వ తరగతి విద్యార్థిని శ్రీ హిందూ గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మరణించిందని, ఈ సంఘటనపై ఎస్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చర్యలు తీసుకోలేకపోవడం దురదృష్టకరమని ఈశ్వర్ అన్నారు తెలంగాణలో గత రెండేళ్లలో గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు సహా 126 మంది విద్యార్థులు మృతి చెందారు, వీరిలో 54 మంది బాలికలు, 72 మంది బాలురు. నాణ్యమైన ఆహారం లేకపోవడం, కలుషిత ఆహారం, మానసిక ఒత్తిడి, పర్యవేక్షణ లోపాలే కారణమని ఆయన విమర్శిస్తున్నారు.ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను గాలికి వదిలేసిందని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీ విద్యార్థులపై చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు దళిత ఆదివాసుల పదవులు ఇచ్చాం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాల్లో చదువుకున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులపై చిన్న చూపు



ఎందుకని ప్రశ్నించారు.పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు.

